నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
13 ఆగస్టు 2026

## పలు కాలనీలలో పర్యటించిన మాజీ కార్పొరేటర్



**అల్వాల్, ఆగస్టు 12 (నినాదం):** అల్వాల్ డివిజన్లోనిరామ్ నగర్ కాలనీ టెంపుల్ అల్వాల్ లో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పాదయాత్ర నిర్వహించిప్రజల సమస్యలపై తెలుసుకునేందుకు పర్యటించారు. డ్రైనేజ్ మ్యానువల్సులలో నిండి బాటసారులకు ఇబ్బంది కలుగుతున్నదని మాజీ కార్పొరేటర్ దృష్టికి కాలిని వాసులు తీసుకువచ్చారు. జలమండలి పర్యవేక్షకుడు సహచరులు పర్యవేక్షించారు . విద్యుత్ స్తంభం కాలనీలో ఒక సైడ్ కు వంగి ఇబ్బంది కలుగుతుందని కాలనీవాసులు పేర్కొన్నారు. కాలనీ ఇబ్బందులను అధికారులకువిన్నవించి న్యాయం జరిగే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజశేఖర్ రెడ్డి, బాలసుబ్రహ్మణ్యం, కుమార్, స్థానిక నాయకులు లింగారెడ్డి, అరుణ్, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో పాల్గొనండి



**వికారాబాద్, ఆగస్టు 12(నినాదం ):** హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో ఈ నెల 13 న నిర్వహించబోయే ర్యాలీలో పాల్గొనాలని సంబంధించిన వివిధ విద్యాసంస్థలను కలిసి బుధవారం ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్ అనిల్ యాదవ్ గారు,దిశా కమిటీ సభ్యులు వడ్ల నందు గారు, పట్టణ నాయకులు అధ్యక్షురాలు శిరీష గారు,రాష్ట్ర బీజేవైఎం యువమోర్చా నాయకులు సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శులు అమర్నాథ్ ,వెంకట్ పట్టణ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, చందు లాల్,శివ పాల్గొన్నారు.

## బీరంగూడ గుట్ట ఆలయంలో ఘనంగా అమావాస్య పూజలు

భక్తిశ్రద్ధలతో అన్నాభిషేకం, మృత్యుంజయ హోమం..

భక్తులకు మహా అన్నదానం



**అమీన్ పూర్, ఆగస్ట్ 12,(నినాదం ):** బీరంగూడ గుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించడంతో పాటు ఆలయ ప్రాంగణంలో మృత్యుంజయ హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తుడు మణికంఠ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్, అర్చక బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో దేవానాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున ఆలయ ప్రాంగణంలో మృత్యుంజయ హోమం, ప్రతి పౌర్ణమి రోజున మహా చండీ హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనే భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రత్యేక పూజలు, హోమాల్లో పాల్గొనదలచిన భక్తులు ముందురోజు ఆలయ అధికారులు, అర్చకులు లేదా దేవాలయ కమిటీ సభ్యులను సంప్రదించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో పూజా కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహిస్తున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈవో దేవానాదం, చైర్మన్ సుధాకర్ యాదవ్ కోరారు.

## మతోన్మాదానికి వ్యతిరేకంగా సీతారాం ఏచూరి చేసిన అవిశ్రాంత పోరాటం నేటి తరానికి ఆదర్శం

సోషలిస్ట్ వ్యవస్థలోనే అన్ని రకాల సమస్యలకు పరిష్కారం

పేద ప్రజల కోసం చివరి వరకు పోరాడిన మహోన్నత నేత

విలువలతో బ్రతికిన సీతారాం ఏచూరి జీవితం నేటి రాజకీయాల్లో అరుదు

సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు





**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 12 (నినాదం):** మతోన్మాదానికి వ్యతిరేకంగా అవిశ్రాంత పోరాటం చేసిన సీతారాం ఏచూరి నేటి తరానికి ఆదర్శమని, పేద ప్రజల కోసం చివరి వరకు పోరాడిన మహోన్నత నేత అని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. సీపీఎం మాజీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా సీపీఎం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వర్తమాన రాజకీయాలు – సోషలిజం పాత్ర అంశంపై సెమినార్ స్థానిక కేవల్ కిషన్ భవన్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్ అధ్యక్షతన జరిగింది. సమాజంలోని స్వార్థ రాజకీయాలు, ఆర్థిక అసమానతలు, శ్రమదోపిడీ, కార్పొరేట్ సంస్థల దోపిడీని రూపుమాపేందుకు నిర్విరామ పోరాటం చేసిన యోధుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఏచూరి బహుబాషా పరిజ్ఞానం కలిగిన గొప్ప నాయకుడన్నారు. నూతన ఆర్థిక సరళీకరణ విధానాలతో దేశానికి జరిగే ఉపయోగాలకన్నా నష్టాలు అధికంగా ఉన్న విషయాన్ని తెలియజేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఒక గొప్ప నిబద్ధత కల్గిన నేతగా పేరొందరన్నారు. విద్యార్థి దశలో అనేక పోరాటాలు చేసి స్ఫూర్తిగా నిలిచారన్నారు. మనమంతా ఆయన ఆశయ సాధనలో ముందుకు సాగుతూ మరిన్ని బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సోషలిస్టు వ్యవస్థ ఏర్పడితే తప్ప ఈ సమస్యలన్నీ పరిష్కారం కావని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాయిలు నర్సింలు జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి కృష్ణ నాయకులు అశోక్ సతీష్ అనిల్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషి ప్రాణాల గ్యారెంటీ లేని ప్రైవేట్ వైద్య సేవలు

వ్యాపారమే ధ్యేయంగా ఆస్పత్రుల నిర్వహణ

కొనసాగుతున్న కాలింగ్ డాక్టర్ల సంస్కృతి

చర్యలకు వెనుకాడుతున్న ఉన్నతాధికారులు

ప్రజల నుండి వెల్లువెత్తుతున్న విమర్శలు



**హన్మకొండ, ఆగస్టు 12, (నినాదం):** జిల్లాలో అనుమతి ఉన్న,లేని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు మనిషి ప్రాణాలను తేలిగ్గా పరిగణిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ప్రమాద స్థాయిలో ఉన్న పేషెంట్ ఆసుపత్రినీ ఆశ్రయిస్తే అడ్మిట్ చేసుకోవడమే తరువాయి, అనంతరం ట్రీట్మెంట్ పేరుతో హడావుడి చేస్తూ లక్షలు గుంజుతున్నారు. పేషెంట్ బ్రతికితే మేమే బ్రతికించామని గళ్ళ ఎగరవేసుకుంటూ పేపర్ ప్రకటనలు ఇవ్వడం అలవాటుగా మారింది. కానీ పేషెంట్ దురదృష్టవశాత్తు అకాల మృతి చెందితే పేషెంట్ ను బ్రతికించడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేసామని సాకులు చెబుతూనే బ్యాడ్ లక్ అని చెబుతూ చేతులు దులుపుకొంటున్నారు. ఇలాంటి సంఘటనలు ట్రై సిటీలో ఎన్నో చూడడం జరిగింది. పేషెంట్ కండిషన్ ను బట్టి ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకోవాల్సిన ఆసుపత్రుల యజమాన్యాలు డబ్బు సంపాదనే ధ్యేయంగా పేషంట్లను విచక్షణ రహితంగా పేషంట్లను ఆసుపత్రిలో అడ్మిట్ చేసుకుంటున్నారు. ఆసుపత్రిలో చేరిన పేషెంట్లకు ట్రీట్మెంట్ ఇస్తూనే తమకు సాధ్యం కాదని ఎమర్జెన్సీ కండిషన్ లో పేషంటు ఉన్నాడని అధునాతన వైద్య సేవలు అందించే ఆసుపత్రికి రెఫర్ చేయాలని సూచిస్తున్నారు. ఒకవేళ తమ ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందిస్తామని చెబుతూనే అడ్మిట్ చేయించుకొని ట్రీట్మెంట్ ఇచ్చినట్లుగా పేషెంట్ దగ్గర ఎంతో కొంత డబ్బులు లాగి తర్వాత తమ నుండి కావడం లేదని చాలా ప్రమాద స్థాయిలో పేషెంట్ ఉన్నాడని కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి కమీషన్ కోసం హైదరాబాదులో వీరికి లింక్ ఉన్న కార్పొరేట్ ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నారు. ఇక్కడ అక్కడ లక్షలు ఖర్చు చేసి నప్పటికీ పేషెంట్ బ్రతికి బయటకు వస్తాడో లేడో నన్న దుస్థితి నేటి పరిస్థితుల్లో చేసుకుంది.

ప్రజల సంక్షేమాన్ని కోరుకునే ప్రజా ప్రతినిధులు వీళ్లే ప్రైవేట్ ఆసుపత్రులను ప్రోత్సహిస్తూ ప్రారంభోత్సవాలు చేస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఒక వేళ ఆసుపత్రిలో పేషెంట్ చనిపోతే ఠాకూర్ సినిమాను తలపించే విధంగా శవాలకే ట్రీట్మెంట్ ఇస్తున్నట్లు నటించి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న దాఖలాలు కూడా ఉన్నాయి. ఇలాంటి మోసపూరిత ట్రీట్మెంట్ ఇచ్చి పేషంటును చంపినా మళ్లీ ఇన్ డైరెక్ట్ గా ప్రజాప్రతినిధులు ఆసుపత్రుల యజమానులకు సపోర్ట్ చేస్తున్నారని విమర్శలు కూడా వినవస్తున్నాయి. ఇటీవల హన్మకొండ జేఎన్ఎన్ ఎదురుగా ఉన్న ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో వరంగల్ కు చెందిన ఒక యువకుడు ఆసుపత్రిలో చేరాడు. ఆస్పత్రి యజమాన్యం ట్రీట్మెంట్ ఇస్తూనే వారి నిర్లక్ష్యం కారణంగా యువకుడు మృతి చెందిన ఘటన పలువురిని కంటతడి పెట్టించింది.

**వివరాల్లోకి వెళితే ..**

వరంగల్ కు చెందిన పంజాల శ్రీధర్ మేదడులో రక్తం గడ్డ కట్టడం మూలంగా పైన పేర్కొన్న ఒక ప్రైవేటు ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యాడు. అయితే పేషెంట్ కు ఐసీయూలో ఉంచి వైద్యులు త్రోంబోలైసిస్ ఇంజక్షన్ ను ఇచ్చారు. ఇంజక్షన్ ఇచ్చిన న్యూరో సర్జన్ పేషంటును ఎప్పటికప్పుడు అబ్జర్వేషన్ లో ఉండాల్సిన డాక్టర్ అందుబాటులో లేకుండా వెళ్ళిపోయాడు. అయితే ఆ డాక్టర్, కాలింగ్ డాక్టర్ గా యజమాన్యం పిలిపించుకొని పేషెంట్ కు ఇంజక్షన్ ఇప్పించి వెళ్లిపోయాడు. ఇంజక్షన్ ఇచ్చిన రెండు రోజులు కుటుంబ సభ్యులతో మాట్లాడిన పేషెంట్ మూడోరోజు బ్రెయిన్ ప్రెజర్ ఉద్రిక్తమైంది. అయితే ఈ ఉద్రిక్తతను యజమాన్యం గమనించకపోవడంతో పాటు ఆస్పత్రిలో సరియైన న్యూరో సర్జన్ లేని కారణంగా బ్రెయిన్ ప్రెజర్ ను గుర్తించలేకపోయారు. న్యూరో ప్రోటోకాల్ ప్రకారం మొదటి రోజు చేసిన స్కాన్లు తర్వాత క్లాట్ పెరిగిందా లేదా బ్రెయిన్ బ్లీడింగ్ అవుతుందా లేదా బ్రెయిన్ హెర్నియేషన్ అవుతుందా అని పరీక్షించడానికి 24 నుండి 48 గంటలలో కచ్చితంగా రిపీట్ చేయాల్సి ఉంది. అయినా పట్టించుకోలేదు.

**పేషంటు కోమాలోకి..**

పేషెంట్ కోమాలోకి వెళ్లి కండిషన్ పూర్తిస్థాయిలో క్షీణించి ప్రాణాపాయ స్థితికి చేరుకున్నాడు. మూడో రోజు సాయంత్రం సడన్ కండిషన్ సీరియస్ కావడంతో వైద్యులు ఆపరేషన్ చేయాలంటూ ముందుగానే బెడ్ చార్జీలు, బిల్లులు అంటూ కాలయాపన చేసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయనీ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

**ప్రాణాలతో వచ్చి శవంగా మిగిలి**

అనారోగ్యంతో ఆసుపత్రికి తన ప్రాణాలను కాపాడుకోవడానికి వచ్చిన శ్రీధర్ కాలింగ్ డాక్టర్లతో సరియైన ట్రీట్మెంట్ అందకపోవడంతో శ్రీధర్ తుది శ్వాస విడిచాడు. ఆసుపత్రిలో అడ్మిట్ అయిన పేషెంట్ రెండు రోజులు కుటుంబ సభ్యులతో మాట్లాడి తన ఆరోగ్య సమస్యలను పాలుపంచుకున్నాడు. ఆ వ్యక్తి అకస్మాత్తుగా కోమాలోకి వెళ్లడం మృతి చెందడం నిమిషాల్లో జరిగింది. ఈ విషయంలో విచక్షణ రహితంగా వైద్య సేవలు అందిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించి ఆసుపత్రుల్లో సరైన వైద్యులు ఉన్నారా లేరా ఉంటే అర్హులేనా అని పరిశీలించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారిపై ఉందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన విషయంలో అధికారులు స్పందించి న్యూరో నిపుణుల కమిటీతో సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతు సమస్యలను పరిష్కరించేందుకు నిరంతర సమీక్షలు నిర్వహించండి

- ధాన్యం కొనుగోలుకు.. అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయండి
- జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశం



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 12 (నినాదం):** రైతు సమస్యలను తక్షణమే పరిష్కరించి నిరంతర సమీక్షలు నిర్వహించాలని అలాగే ధాన్యం కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశించారు. మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా అదన కలెక్టర్ అధ్యక్షతన పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీమతి ఎల్. సుగుణ బాయి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీమతి చంద్రకళ, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి రియాజ్ ఇతర అధికారులతో ఖరీఫ్ 26-27 కాలానికి సంబంధించి ధాన్యం సేకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా కలెక్టర్ మేడ్చల్ జిల్లాలో 15 కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేయవలసిందిగా ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన మేరకు గన్నీల అందుబాటులో ఉంచవలసిందిగా అధికారులకు ఆదేశించారు. రైతులు తమ వడ్లను తడి, తాలు దుమ్ము లేకుండా శుభ్రపరచి, బాగా ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావలసిందిగా అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. అలాగే వరికోత సమయంలో వరి నూర్పిడి యంత్రాల యజమానులతో సమన్వయం చేసుకుని ధాన్యం క్రమపద్ధతిలో కొనుగోలు కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) బాధ్యతాయుతంగా వ్యవహరించి, కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ట్యాబ్ ఎంట్రీలు ఆలస్యమవడం వల్ల రైతుల చెల్లింపులు ప్రభావితమవుతున్నందున, ప్రతి ఎంట్రీను అదే రోజు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో నిరంతర సమీక్ష నిర్వహించాలని కూడా తెలిపారు. రైతులు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలోపే వారి ఖాతాల్లో నేరుగా చెల్లింపులు జమ చేయబడతాయని పేర్కొన్నారు. చివరిగా, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లాకు మరియు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

## కోడంగల్ లో కొనసాగిన సిపిఐ పాదయాత్ర

- మార్పు కోసమే పాదయాత్ర
- పండిట్ విజయలక్ష్మీ, గంటి సురేష్ కుమార్





**కొడంగల్, ఆగష్టు 12(నినాదం)**

ప్రజా వ్యతిరేక పాలనతో భారతీయ జనతా పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తుందని దేశంలో సమూల మార్పులు తీసుకురావడానికి సిపిఐ పాదయాత్ర నిర్వహిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిట్, సిపిఐ కొడంగల్ నియోజకవర్గ కార్యదర్శి గంటి సురేష్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి పీర్ మొహమ్మద్ , జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేష్ లు అన్నారు. బుధవారం కోడంగల్ లోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో లహౌటీ కాలనీ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా వినాయక చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి, ఆర్థిక దోపిడికి ప్రవేట్ సంస్థలు పాల్పడే విధంగా కేంద్రం తప్పుడు నిర్ణయాలు తీసుకుంటుందన్నారు, రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన కేంద్రం మద్దతు ధరలు కల్పించడంలో విఫలమైందన్నారు. నిత్యవసర సరుకుల ధరలు సామాన్యులకు అందకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా కలిసి రావాలని దేశంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఐ ప్రచార జాత పాదయాత్ర నిర్వహిస్తుందని, బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలే దాని పతనానికి దారి తీస్తాయని, దేశంలో మార్పు కోసం సిపిఐ పోరాటం సాగిస్తోందన్నారు. బీజేపీ 12 ఏళ్ల పాలనలో ప్రజలకు ఉపయోగకరమైన ఒక మంచి పని చేయలేకపోయిందని, ధరలను అరికట్టడంలో, ఉద్యోగాల కల్పనలో విఫలమైందని, మహిళా రిజర్వేషన్ విషయంలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చినా దానికి నియోజకవర్గాల పునర్విభజన బిల్లును జోడించి ఆమోదింపజేసుకోవడానికి కుట్ర పన్నారన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలు అనేకమార్లు లీక్ అయి లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారని, చివరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిందని, బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని క్రమబద్ధంగా దెబ్బతీస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు. విత్తన చట్టం. విద్యుత్ సవరణ చట్టాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని విమర్శించారు, 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే విధానాలను తీసుకురావడం ద్వారా కార్మికుల హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తుందని సమ్మె చేసే హక్కు, గుర్తింపు సంఘాల రిజిస్ట్రేషన్ వంటి హక్కులను పరిమితం చేస్తున్నారని ఆరోపించారు. వి. బి. జి. రాంజీ' చట్టాన్ని వెంటనే నిలిపివేసి, ప్రస్తుతం అమల్లో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టంను యథాతథంగా కొనసాగించాలన్నారు. గ్రామీణ పేదల పోరాటాల ఫలితంగా అమలులోకి వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా కొత్త విధానాలు ఉన్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం వి బి జి రాంజీని వెనక్కి తీసుకొని ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ ను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మహిళా సంఘం నాయకురాలు సావిత్రి , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రయ్య , ఇలియాజ్ , రాజు నాయక్ , హుస్సేన్ , ఆంజనేయులు , సాయప్ప శంకర్ నాయక్ , హనుమంతు తులసి రామ్ నాయక్ , నర్సింలు తదితరులు పాల్గొన్నారు .

## ఆమనగల్లు ఎక్సైజ్ పరిధిలో విస్తృత తనిఖీలు, ఒకరి అరెస్ట్

**ఆమనగల్లు, ఆగస్టు 12(నినాదం):** ఆమనగల్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాల్లో ఎక్సైజ్ సీఐ బాధ్యనాథ్ చౌహాన్ ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, ధాబాలు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా కడ్తాల మండలం చెరికొండ గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని అక్రమంగా సారా సరఫరా చేస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి ఎనిమిది లీటర్ల సారా, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ బాధ్యనాథ్ చౌహాన్ హెచ్చరించారు.





## కల్వకుర్తి అభివృద్ధికి రూ. 130 కోట్లు మంజూరు చేయాలని సీఎంను కోరిన ఎమ్మెల్యే

నిరుపేద కుటుంబాల ప్రయోజనార్థం అదనంగా 2,000 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని కోరిన ఎమ్మెల్యే



**ఆమనగల్లు, ఆగస్టు 12(నినాదం):** కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్లో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలుపై పలు కీలక ప్రతిపాదనలను సీఎంకు సమర్పించారు. ?మున్సిపాలిటీల అభివృద్ధికి రూ. 80 కోట్లు ఇవ్వాలని ఆమనగల్ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రూ. 30 కోట్లు, కల్వకుర్తి మున్సిపాలిటీకి రూ. 50 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ?గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థకు రూ. 50 కోట్లు: నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు,గ్రామపంచాయతీలలో అండర్గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థనుమెరుగుపరచడానికి రూ. 50 కోట్ల నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో పేదలు, లంబాడీ సామాజికవర్గాల జనాభా అధికంగా ఉన్నందున వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు అదనంగా మరో 2,000 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రత్యేకంగా అభ్యర్థించారు. నియోజకవర్గంలోని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ఈ ప్రతిపాదనల ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, నిధుల మంజూరుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు

## చేయూత పింఛన్ల కోసం అర్జీలు వెంటనే దరఖాస్తు చేసుకోవాలి

వస్పుల శ్రీశైలం



**ఆమనగల్లు, ఆగస్టు 12(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేయూత పింఛన్ పథకానికి అర్హులైన వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం కోరారు. బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయంలో 5వ వార్డు దరఖాస్తుదారులతో కలిసి ఆయన వార్డు ఆఫీసర్ వెంకటరామిరెడ్డికి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత మరియు చేనేత కార్మికులు ఈ పథకానికి అర్హులని తెలిపారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

